# కాలం కాటేసింది

ఆకుల వి. పానకేశ్వరరావు

'సద్దాలూ కోరుకో? ఏం కావాలో?'

అన్నాడు పరంధాములు ... కూరుకు పోతున్న మగతకళ్ళతో.

'గొప్పోరు మీరు. మీ చల్లనిచూపు మామీదుంటే అదే పదేలు' – అంటుంది కోర్కెలు లేని సద్దాలు

◆ ◆ ◆

ఆ ప్రాంతంలో రెండు మూడు వందల ఎకరాలకు కాపలా — 'నాగడు'. రేయనక పగలనక, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకుని కాళ్లు బలపాలు కట్టేటట్లు మూడు వందలఎకరాల మాగాని భూమికి తను కాపలా. గడ్డిపోచ వేసరా రాకుండా కాపలా కాస్తున్నాడు. ఇదీ లోటు అని వేలెత్తి చూపించ గలిగిన వాడు లేనేలేడు.

బస్తీలో చదువుతున్న పరంధాములు స్వగృహానికి ... తన స్వగ్రామానికి వచ్చి నాలుగు రోజులయింది. బొమ్మ కబుర్లతోనూ మేనకోడలు శశి ఊసులతో యింటివద్దనే గడచిపోయింది.

'కాస్త పొలం పుట్రా చూచి రారాదన్నా,' అని తల్లిచెప్పిన నాలుగురోజులుగా అరుస్తూనేవుంది కానీ యీ నాలుగురోజుల నుంచి యీ విషయం తన చెవుల్లో దూరలేదు. యీ వేళ ఉత్సాహం అసలు తగ్గిందేమో యీ ముక్కలు చెవులకు సోకాయి.

సాయంకాలం నాలుగుగంటలకు టవల్ పైన వేసుకుని బయలు దేరాడు, పొలంగట్టు వెంబడి. పచ్చని పంటచేలు చూడముచ్చట గొలుపుతున్నాయి. యిన్నాళ్ళుగా పట్టణ వాతావరణానికి అలవాటుపడిన పరంధాములు యీ ప్రకృతి దృశ్యాలు – పంట పొలాలు పల్లెవాతావరణానికి ఎంతో ఆనందపడ్డాడు. కాలువ గట్టున నడిచివెళ్ళి పొలం చుట్టూ ఒక మారు చుట్టివచ్చాడు.

నరాకను – పొలం పరిశీలించడం యింతా గమనిస్తున్న ఒక పడుచు పిల్లపై నిలబడింది పరంధాములు దృష్టి. నల్లగా బురదకాళ్ళు కడుక్కొని గట్టెక్కి చేరుకున్నాడు. రాకను గమనించిన ఆ వనిత వేషాన్ని సర్దుకుంది

"ఈ పొలం తమరిదాండి అయ్యగారు!"

పలుకరించిందా పిల్ల.

'అవును. నీవు ఎవరవు?' ... ప్రశ్నించాడు పరంధాములు.

'కాపలా నాగడి కూతురండీ!' సమాధానమిచ్చింది.

ఎన్నాళ్ళనుంచి వుంటున్నారు మీరిక్కడ' తిరిగి ప్రశ్నించాడు.

'ఏడాదయింది బాబు' — అన్నది.

'కాపలా సరిగా కాస్తున్నాడా? దొంగతనాలు తగ్గాయా?' ప్రశ్నించాడుపరంధాములు

'ఇప్పుడు కాస్త నయమండి ... ఆ యిదవ నాయాళ్లు అంతగా తిరగడంలేదు,' అన్నది

ఇలా సాగిపోయింది ఆ యిరువురి సంభాషణం. రవి పశ్చిమాద్రిని చేర – పట్టణ వాతావరణానికి అలవాటు పడిన పరంధాములు చీకట్లో తడుముకుంటూనే యిల్లుచేరాడు.

"తను పుట్టిపెరిగిన ఊరు తను యింతవరకూ సెంటు పొలం సంపాదించినపాపాన పోలేదు. తాత ముత్తాతలు సమకూర్చిన ఆస్తిని చెల్లా చెదురు కానీయకుండా కాపాడుకోనవలసిన బాధ్యత ఎంతయినా వుంది తనపై. ఇన్నాళ్ళుగా యీ మధ్యకాలంలో పుట్టిన ఊసును పూర్తిగా విస్మరించకపోయినా, తను పట్టణంలో కృత్రిమ నాగరికతకు, సంకుచిత మనస్తత్వాల మధ్య యిమిడి ఆ జీవనానికి అలవాటు పడిపోయాడు పరంధాములు.

కాపలా నాగడి కూతురు పల్లె పల్లెటూరి అమాయకురాలు పాపం తనరాకను గమనించి పొలం వద్దకు వచ్చింది. పరామర్శించింది. ఇంత నిర్మలంగా వుంటాయిగాబోలు పల్లె జీవులు అనుకున్నాడు. తన క్లాస్‌మేట్ రమకు ఎంత గర్వం. పలకరించినా పలకదు. తనను తానుగా గొప్పచేసుకుని స్త్రీనని జంకూ గొంకూ కూడా లేకుండా పలుకరించింది. తను కాపలాదారు కూతురునని అల్పత్వమా? కాదు. అలాఅయితే తనవద్ద పనిచేసే జవాను ఎన్ని సార్లు పిలిచినా చెప్పినపని అందుకోడు. మాటకు తగిన సమాధానం యివ్వడు. అధికారివలె పోజుపెట్టి పైకి చూస్తాడు. దీనికంతకు కారణం నివసిస్తున్న గడ్డ ... తింటున్న తిండి ... చుట్టూ వున్న సమాజం, తాగుతున్న నీరు పీలుస్తున్న గాలి... వీటిలోని స్వచ్ఛత మానవుని స్వచ్ఛందంగా తయారుచేస్తుంది. ఈనాటి సర ప్రాంతి సంభాషణానికి ఆనందించిన పరంధాములు మరునాడు కాస్త ముందుగానే బయలుదేరాడు చేతిలో ముల్లుగర్రతో.

కాలువలో నీరు ముంచుకోవడానికి గుడిసె నుంచి వెలికివచ్చింది కుండతో కాపలా నాగడి కూతురు.

'అయ్యగారు యిప్పుడిక్కడే వుంటున్నారు? ... ముందుగా ప్రస్తావించింది.

'పట్టణంలో, ... సమాధానం పలికాడు పరంధాములు.

'మీరుండేది ఎక్కడ? ... అడిగాడు.

'ఎదురుగా దూరంగా కనబడే గుడిసెలో

'ఎవరెవరుంటారు?' ... ప్రశ్న వేశాడు పరంధాములు.

'నేను – మాఅయ్య యిద్దరమూను' అన్నది

'నీ పేరు?...ఆరాటంతో బిగువున ప్రశ్నించాడు పరంధాములు.

(తరువాయి 17 వ పేజీ)

# కాలం కాటేసింది

(9 వ పేజీ తరువాయి)

'పద్మ. కానీ, గొడ్డకాడ పిల్లలు పద్దీ అంటారు. మా అయ్య పద్దాలూ అంటాడు.'

'మరి నేనేమని పిలవమంటావు?' అడిగాడు

'తమరిష్టం ... ఎలా పిలిచినా పలుకుతాను' అన్నది

'నేనూ పద్దాలూ అని పిలుస్తాను,' అన్నాడు పరంధాములు. పద్దాలుకు పదునాలుగు సంవత్సరాలు వయసుంటుంది. అంత అందంగా లేకపోయినా అందవిహీనత మాత్రం కాదు. ఉన్నంతలో మగవాళ్ళలకు ముచ్చట గొలిపే అందానికి తరుగులేదు. తన తండ్రి పైపంచ కాబోలు ... వల్లెగా ధరించింది. ముఖాన బొట్టు కొట్టవస్తున్నట్లుంది. చిరిగిన గోలంతా వాళ్ళలేమిని తెలియచేస్తుంది. కానీ పద్దాలు సద్ది కట్టవచ్చింది

సరే పద్దాలూ యిటు చూడు, ఈ పొలంలో ఒంటరిగా వున్నావు కదా మీకు భయం కాదా ... పాములు, దయ్యాలూ భయపెట్టవా? అడిగాడు పరంధాములు.

లేదు, భయమనంటే, ఇక్కడెలావుంటాం. ఊళ్లో వుంటే మా పొట్టలెలా పూడతాయి. రెక్కలాడితేగాని మాకు డొక్కలాడవు అంది

'పద్దాలూ.. ఇక్కడెందుకు. ఎవరినైనా పెళ్లి చేసుకొని వెళ్ళిపోరాదూ. ఈ అవస్థలో నీవెందుకు? — సందేహం వెలిబుచ్చాడు సమస్యను త్రుటిలో పరిష్కరించినట్లు తల పంకించాడు పరంధాములు.

'అయింది బాబూ, నాకు పెళ్ళయింది అదొక పెద్ద కథ. అదంతా మనకెందుకులే బాబూ. మాలాటోళ్ళ కథలు ఎవరిక్కావాలి? ఆవేదనను వ్యక్తీకరించింది పద్మ.

'అదేంటి పద్దాలూ ... నేను వినకూడదా చెప్పవూ' బలవంత పెట్టాడు.

'మా అమ్మ వుండగానే నాకు మా అయ్య పెళ్లి చేశాడు. కొద్ది రోజులకే కాపరానికి పంపించారు. పెళ్ళయిన కొత్తలో హుషారుగా చలాకీగా బాగానే వున్నాడు ఆయన కొన్నాళ్లకి ఒక చదువుసేర్పే పంతులమ్మతో సాహవాసం చేసి నన్ను ఎడమొఖం పెడమొఖంగా చూస్తే మా అయ్య తీసి యిక్కడకు తీసుకొచ్చాడు, చెప్పింది తన కథంతా పద్దాలు

'పద్దాలూ నిన్ను చూసినప్పటినుండి నాకు అదోలా వుంది అన్నాడు.

'ఏంటి? బాబూ అల్లా అంటున్నారు. తమరు గొప్పింటి బిడ్డలు. మేం కడజాతిన పుట్టినవాళ్లం. బ్రతుక్కి రెక్కలు ముక్కలు చేసుకొని జీవించేవాళ్లం'

'అదేంటి పద్దాలూ .. కాలం ఎప్పుడూ ఒకటిగా వుంటుందా బండ్లు ఓడలు కావచ్చు ఓడలు బండ్లు కావచ్చు కష్టాలు కలకాలం వుండవు.'

'మాలాటోళ్ల కష్టాలు ఎవరు చూస్తారు బాబూ, తక్కువకులం అంటేనే అందరికీ తేలిక.'

'అవును యీ రోజుల్లో కులాలనుబట్టి వ్యక్తులకు విలువలు కడుతున్నారు. మనిషికి వ్యక్తిగతంగా నిజమయిన విలువ లభించడంలేదు

'బాబూ అన్నీ తెలిసినోరు మీకు తెలియని దేముంది. నా జీవిత మింతేనంటారా?' ... తన భవిష్యత్తుని తెలుసుకోవాలని ఆరాటపడుతున్న పద్దాలు సూటిగా ప్రశ్నించింది పరంధాములుని. యీ అమాయకురాలికి నచ్చే సమాధానం చెప్పటంకోసం తడుముకున్నాడు

'పద్దాలూ ... మీ ఆయన దగ్గరే వుండరాదూ ... ఎలాగో మరపించి నీవైపు మరల్చుకోలేవా?'

'అదీ చూశాను బాబూ తను పొలంనుంచి వచ్చేసరికి తల దువ్వుకుంటే ... ఎవరికోసమే ఎవరికోసమే యీ సింగారం. అని కసురుకునేవాడు ఉతికినబట్ట కట్టినా అంతే. ఇంకెలా బాబూ ... ఆ బాధపడలేక మా అయ్య తనదగ్గరే వుంచుకున్నాడు.

పద్దాలు ఆరాటాన్ని గమనించాడు పరంధాములు. పద్దాలు నిండు వయసులో పొంగిపోతున్న యౌవనాన్ని చిరిగిన వలువలు కప్పి పుచ్చలేక పోతున్నాయి. ఎండకు వానకు కాకలుతీరిన శరీరం. భయంలేకుండా ఒంటరిగా గడుపుతుంది జీవితం. కల్ల కపటం ఎరుగని జీవి పరంధాములు మనసు చెదిరింది ఆ బలమయిన బాహువుల్లో ఒకసారి యిమిడిపోతే.

రాత్రిల్లా ఒకటే యోచన. తిండి సయించలేదు. కంటికి కునుకులేదు. కలత నిదుర పట్టింది. కలత మనసులో కలలు కొల్లలుగా వచ్చాయి. పద్దాలూ తనూ కలసి ఎప్పుడెప్పుటో తిరుగుతున్నట్లు ఏవేవో చేస్తున్నట్లు కలలు కన్నాడు. ఊహలో ఊహల్లో తేలిపోతూ మేలుకొంచాడు నిద్రనుండి.

మనసులోమాట పద్దాలుతో చెప్పి ఒప్పించాలనుకున్నాడు. కాని మనసు సంకోచిస్తూనేవుంది. అభం శుభం ఎరుగని ఆ అమాయకురాలి జీవితంలో ప్రవేశించినది వీధికి లాగటానికి మనసు అంగీకరించడంలేదు. కానీ కోర్కె అణగడంలేదు. చివరకు తన బలీయమైన కోర్కెల కాళ్లక్రింద నలిగిపోవడానికి సిద్ధమయ్యాడు.

నాగడు ఊళ్ళోకి రావడం సడికట్టి మెల్లగా ఊరు దాటి పొలం గట్లవెంబడి నాగడి గుడిసెకు చేరుకున్నాడు. పద్దాలును మనసులో క్షణం ఊహించుకుని స్వప్నలోకాలలో తేలిపోయాడు. పద్దాలుతో ఊసులు మొదలెట్టాడు.

'పద్దాలూ — జీవితంలో బ్రతుకు రుచి చూశావా?'

తనభావనను మాటల్లో యిముడ్చాడు.

'మాకేం తెలుసు బాబూ? మోటోళ్లం. మీలాటోరు చెబితే వింటాం'. అగం కాని మాటలు పలికింది

'పద్దాలూ నీతో మాటాడుతుంటే నాకేదో హాయిగావుంది. నీవు నాకెలాగో వున్నావు. ఒకసారి నీతో యేదో అనుభవిద్దామని వుంది' చెప్పేశాడు.

'అమ్మో ... మా అయ్యకు తెలిస్తే ఏమన్నా వుందా? నరికేస్తాడు. గొడ్లకాడ పిల్లలు ఏదో పరాచికమాడితే వాళ్లని చావతన్నాడు

ఎగరేస్తున్నా చూస్తే ఏమనుకుంటారు? వద్దు [illegible]?

'అల్లా భయపడ కూడదే పద్దాలూ. నాకేం భయం లేదు. బస్తీలో యిలాంటివి ఎన్నని. సీమల్లో యివన్నీ లెక్కచెయ్యరు. బజారులోనే సరసాలు పెట్టుకుంటారు. నీకేం భయంలేదు. లేవన్నా గా'

'ఏమో నాకు భయం వేస్తుంది.

'ఏం... ఏమంటావు. ఎప్పుడు? చీకట్లోనా? వెలుతురులోనా? చెప్పు పద్దాలు.

చెప్పా! చిన్న పిల్లవాడిలాగా అమాయకంగా మారం చేశాడు పరంధాములు. పద్దాలు మనసు కరిగింది.

గొప్పాయన తనకు కావాలంటున్నాడు. కాదంటే ఏంబావుంటుంది. అంటే ఆయనకు కోపమేమో. అనకుంటే తండ్రి ఏంచేస్తాడో. అయినా ఏదో చాటుగా పరంధాములుతో కలిసిపోవడానికి మనసుగా గట్టిగా బలవంతం పెట్టింది. కోర్కెకు లొంగిపోయింది. ఇక పద్దాలుకు మిగిలిందల్లా పరంధాములు కోర్కె తీర్చడమే. ఎలా? పద్దాలు మనసు మనసులో లేదు. ఏమేమి మవుతుందో.

రాత్రిళ్లు తన ప్రక్కనే పడుకుంటాడు అయ్యా. చీమ చిటుక్కుమన్నా పసికడతాడు అయ్యా. పగలు ఎడారిలాంటి యీ మైదానంలో పరంధాములుకు తన శరీరాన్ని ఎలా అర్పిస్తుంది? రెండుమైళ్ల దూరంవరకు ఎవరైనా తేలిగ్గా చూడవచ్చు. ఇది లాభం లేదంది. ఎలా? తనగుడిసెలో యీపనిచేస్తే. తిన్నింటికే ద్రోహం తలపెట్టినట్లవుతుందని తన అల్పబుద్ధికి తట్టింది.

'బాబుగారూ వచ్చే అమాసనాడు, కోటప్ప కొండ కాడకి తిరణాలకి వస్తాం. మీరొస్తారా? అక్కడయితే బాగుంటుంది. నేనెలాగో తప్పించుకుని మీదగ్గరికొస్తా. ఆ రాత్రి మనిద్దరం, పొరుగూరికి పోదాం' అన్నది పద్దాలు.

కాస్తకష్టసాధ్యమైనా ఎవరూ తెలియని చోటు, ఆ కటిక చీకట్లో కొండరాళ్లలాంటి, ఆ మట్టిగడ్డల్లోహాయిఅనిపించిందిపరంధాములుకు.

అమావాస్య నాడు. చీకట్లో గూడా ఎవరూ చూడకపోయినా ఆ పరమాత్ముడు చూస్తూనే వుంటాడని కామాంధకారంలో కళ్లుమూసుకుపోయిన పరంధాములుకు తట్టలేదు.

ముస్తాబులు ముచ్చటగ చేసుకొని పద్దాలు బయలుదేరింది కోటప్పకొండకాడికి. పరంధాములును గమనిస్తూనే వెన్నంటి వెంబడించింది. ఇరువురూ పదిగజాల దూరంలో ఒకరినొకరు తెలుసుకుంటూనే తెలియనట్లు, ముసి ముసి నవ్వులు పెదవి గాటునీయకుండా ప్రభలవెంబడి కార్డుల గొదలో కొండకు చేరుకున్నారు.

తిరునాళ్ల ముచ్చట్లు ముగించి ఆనంద డోలికల్లో తేలిపోవటానికిగాను చీకట్లో పెడత్రోవ తొక్కారు. ఈదరగాలి చలిగా వీస్తుంది. బుస్సుమంది. ఉలిక్కిపడ్డాడు పరంధాములు. దొంగకు తేలు కుట్టినట్లు తనలోనే దిగమింగాడు. కాలు కదపలేని పరంధాములు పద్దాలుపై ఒరిగిపోయాడు. భరించలేనిపద్దాలు చతికిలబడింది. కసితీరని నాగుబాము పరంధాములని పద్దాలు కాలుపై కాటేసింది. అమ్మో అంటూ నేలకూలారు పద్దాలు. నురగలు కక్కుతూ పరంధాములు ... పద్దాలు ... ఒకరికొకరు శాశ్వతంగా పెనవేసుకున్నారు. నాగుబాబు కాటేసినా ... కాలానికి ఎదురీద లేని యీ జీవుల కోరికలు భగవంతుడు కూడా మన్నించలేకపోయాడు. ఇచ్చటలేని సౌఖ్యం స్వర్గంలో మాత్రం వుంటుందంటారు? కాలమే నాగుబామై వారిరువురినీ కాటేసింది.

'పద్దాలూ ... కోరికో ... ఏం కావాలో, యీ క్షణంలో నీకోర్కెతీర్చి కన్నుమూస్తాను' అంటున్నాడు పరంధాములు.

'నేనూ వస్తానంటూ' అనుసరించింది పద్దాలు. కాలం స్తంభించలేదు. కోర్కె తీరలేదు. యిరువురూ శాశ్వతంగా ఏకమయ్యారు.

## మణిపాల్ అద్భుతగాథ

(8 వ పేజి తరువాయి)

ఇతర ప్రాంతాలలో ఇంకొక రెండు విశ్వవిద్యాలయాలను స్థాపించడానికి పథకాలను ఆయన సిద్ధంచేశారు.

"విద్య దేశానికి నిరుపమానమైన సంపద. మీదగ్గర ఒక లక్షరూపాయలుంటే దానిలో సగం ఇంకొకరికిచ్చివేస్తే మిగిలేది 50,000 రూపాయలు మాత్రమే. కాని విద్య అనే ధనం. మీ దగ్గర ఉండి ఇతరులకు అంతా ఇచ్చివేసినా అసలేమీ తరగదు!"—ఇదీ డాక్టర్ పాయ్ విశాల దృక్పథం

స్కాలర్‌షిప్పులద్వారా విద్యాభ్యాసం చేసిన డాక్టర్‌పాయ్ వాటిద్వారా బీదవిద్యార్థులకు జరిగే మేలు ఎన్నటికీ మరచిపోరు. "నూటికి 75 మార్కులపైన వచ్చిన ఏవిద్యార్థికీ ఈ మణిపూర్‌లో స్థానంలేకపోవడమంటూ వుండదు." అని డాక్టర్ పాయ్ అన్నారు.

భారతీయ ప్రజాతంత్రవిధానములోనూ, విద్యా రంగములోనూ డాక్టర్ టి. ఎమ్. ఎ. పాయ్‌వంటి వ్యక్తులే ఒక క్రొత్త వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఆయన సాధించిన విజయాలు పబ్లిక్ రంగములోను, ప్రైవేట్ రంగములోను కూడా ఒక నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నాయి.

వాస్తవానికి నవభారతావనివిజయవంతముగా పురోగమించాలంటే ఏ విదేశీ సహాయాలకంటె డాక్టర్ పాయ్‌వంటి వ్యక్తుల నిరంతర కృషియే మనకు ప్రధానమైనది.